# టిప్ ఫర్ టాప్

—రేపూడి రాజేష్

సాగర్ "సిద్ధార్థ నర్సింగ్ హోం" లోకి అడుగు పెట్టేసరికి అక్కడున్న ఎలక్ట్రానిక్ వాల్‌క్లాక్ "క్వార్ట్జ" మృదు మధురమయిన సాంగీత ధ్వనిలో ఒక్కసారి "ఠంగ్!"ని మ్రోగింది సమయం ఆరున్నరని సూచిస్తూ....

అప్పటికే డాక్టర్ సిద్ధార్థ కన్సల్టింగ్ రూం పేషంట్సుతో నిండి వుంది, ఎప్పటిలాగే. సాగర్ ఆ హాల్‌లోని పేషెంట్సుని అందరినీ ఒక్కసారి పరకాయించిచూసి డాక్టర్ సిద్ధార్థతో తన పని ముగిసేసరికి కనీసం గంటన్నర తక్కువకాదని అనుకుంటూ. అక్కడ ఖాళీగా వున్న కుర్చీలో కూర్చున్నాడు. తన మెడికల్ కిట్‌ని పక్కన పెట్టుకుని.

పేషంట్సు ఒక్కొక్కరే చెకప్ పూర్తి చేయించుకుని వెళుతుంటే, వెంటనే వేరొకరొస్తున్నారు. దాంతో ఎప్పటిలానే నిండిపోతుంది ఆ హాల్ ఒక అక్షయపాత్రలా....

తీరికగా కూర్చుని ఇదంతా గమనిస్తూనే, ఆ హాల్‌నంతటినీ అంగుళ మంగుళం పరిశీలిస్తున్నాడు సాగర్. అనుకోకుండా హఠాత్తుగా అతని దృష్టిపథాన్ని ఆకర్షించింది. ఓ మెడికల్ కంపెనీ తాలూకా డేట్ కేలండర్. అందులో యథాలాపంగా కన్పించిన ఓ డేట్‌ని చూసి ఒక్కక్షణం ఉలిక్కిపడ్డాడు తొట్రుపాటుతో.

అందుక్కారణం. మరునటిరోజు అతని మరదలు "మానస" పుట్టినరోజు కావటమే. సిద్ధార్థ నర్సింగ్ హోమ్‌లో పని ముగించుకుని సాగర్ బయటకు వచ్చేసరికి సమయం 8-30 అయింది. ఆనాటితో కాకినాడలో క్యాంప్ పూర్తి కావటంతో సరాసరి రూము చేరుకుని అలసిన శరీరాన్ని చన్నీటి స్నానంతో సేదతీర్చి, ఫ్రెష్‌గా తయారయి భోజనం ముగించి అదరాబదరా బస్టాండుకి చేరుకొన్నాడు.

బస్టాండుకి వెళ్ళేదారిలో ఓ "గిఫ్ట్ సెంటర్" దగ్గర రిక్షా ఆపుచేయించి ఖరీదయిన ప్రెజెంటేషన్ ఒకటి "గంధం చెక్కతో చెక్కిన రతీ మన్మధుల బొమ్మ"ను తీసుకున్నాడు. సాగర్, బస్టాండుకి చేరుకునేసరికి మొదలయిన

సన్నని తుంపర చూస్తుండగానే ఉధృత రూపం దాల్చింది. వర్షంలో ప్రయాణం ఎలాంటి వారికయినా చిరాకు తెప్పించడం సహజమే అయినా మెడికల్ రిప్రజెంటేటివ్‌గా మూడు సంవత్సరాలను భవమున్న సాగర్‌కి అపుడపుడూ ఇలాంటి తప్పనిసరి ప్రయాణాలు తప్పవు కనుక అతనికెలాంటి ఇబ్బంది కలగటంలేదు. కానీ— పేరుకు పెళ్ళికాని బ్రహ్మచారయిన సాగర్ స్వతహాగా మెడికల్ రిప్రజెంటేటివ్ కుండే ఆ అలవాట్లన్నింటినీ అంతో యింతో పుణికి పుచ్చుకుని అపుడప్పుడూ జరిగే పార్టీలలో మందు విందు. ఇలాంటి చలి సమయాల్లో మగువపొందురుచి చూస్తుండటం మూలంగా—

ఇపుడు— వర్షంగాలికి వణుకుపుడుతున్న అతని శరీరం అతివ బిగి కౌగిలిలో రగిలే వేడి నిట్టూర్పుల సెగలో చలికాచుకోవాలని ఆత్రంతో ఆరాటపడసాగింది.

మెల్లగా వర్షం ఉధృత తగ్గింది. ఉండుండి చలిగాలి సన్నని తుంపరలు జత కలిసి రివ్వున వీయసాగింది. ఆగాలి వీచినప్పుడల్లా అతని నరాలలో జివ్వున లాగేస్తూ—మేనంతా మెలిదిరిగిపోతూంటే ఆపోందుకోవం మార్గాన్ని అన్వేషిస్తూ ఆలోచనలలో చేతికున్న యింపోర్టెడ్ వాచ్‌లో "టైం" చూసుకున్నాడు.

చివరి బస్ బయలుదేరేందుకు మరో అరగంట సమయముంది. అంతవరకూ ఏం చెయ్యాలా! అని ఆలోచనలతో దిక్కులు చూస్తూంటే—

అపుడు కనిపించిందతనికి కీపీడలాంటి చీకటిలో ఒంటినిండా ముసుగు కప్పుకుని నిలబడిఉన్న బొమ్మలాంటి ఓ అమ్మాయి. అటువంటి వ్యవహారాల్లో ఇష్టపసిగట్టేనేర్పున్న సాగర్ సిగరెట్ వెలిగించి దమ్ములాగుతూ ఆ అమ్మాయి పక్కకు పోయి నిలబడ్డాడు. అటూఇటూ చూసి అక్కడెవ్వరూ లేకపోవటంతో చొరవచేసి అడిగాడు మెల్లగా—"ఏ ఊరెళ్ళాలండీ!" అని.

బదులు పలకలేదు ఆ అమ్మాయి. మరింత చీకటిలోకి వంగి నిలబడింది.

"మీ పేరేమిటండీ?" మరో ప్రశ్న.

అప్పటికీ సమాధానం రాలేదు ఆమె నుంచి. ఆమె చేత ఎలా మాట్లాడించాలా అని ఆలోచిస్తున్నాడు సాగర్. ఓరకంట చుట్టూపరికించి చూస్తునే

అదే సమయంలో....

బస్టాండ్‌లోని ప్రయాణీకుల్ని ఒక్కొక్కర్ని పరిశీలనగా చూస్తూ ఆటూగా వస్తున్నారు యిద్దరు వ్యక్తులు

సాగర్ ఊహించని విధంగా అప్పుడు నోరు తెరిచింది. "ఏమండీ! మీకు పుణ్యముంటుంది. నేను యిక్కడున్నానని అవచ్చేవాళ్ళతో చెప్పకండి" అని చేతులు జోడించి సాగర్‌ని బ్రతిమాలుతూ మూసిఉన్న ఓ ఫ్రూట్ స్టాల్ వెనక్కి పోయి దాక్కుంది. కారణం ఏదయినా కానీయ్ ఆమె యింట్లోంచి పారిపోయివస్తున్న కేసన్న విషయం.సాగర్‌కి అర్థమైపోయింది. అప్పటికే ఆయిద్దరు

వ్యక్తులు అక్కడికి చేరుకొని చుట్టుప్రక్కల పరిశీలనగా చూస్తూ సాగర్ ని ఉద్దేశించి- "సార్: వైట్ జాకెట్, స్నఫ్ శారీ వేసుకొన్న యిరవై ఏళ్ళ తెల్లటి అమ్మాయ్ ఇటువైపు రావటం చూశారా" అనడిగారు.

"బస్ కోసం గంట నుంచీ వెయిట్ చేస్తూ యిక్కడే ఉన్నాను. అటువంటి అమ్మాయ్ యిటు వైపు ఎవరూ రాలేదు" తడబడకుండా చెప్పాడు సాగర్.

రఘూ! నే చెప్పలేదూ మన కంట పడేలా అది బస్ స్టాండ్ కి రాదని, ఏ రైల్వే స్టేషన్ కో పోయివుంటుంది. పదచూద్దాం అంటూ ఆ రెండో వ్యక్తిని లాక్కుపోయాడా మొదటి వ్యక్తి యిద్దరు వ్యక్తులు ఆ ప్రదేశం నుంచి కనుమరుగవ్వగానే "నీకేం భయంలేదు ఇక బయటకిరా" అంటూ ఆమె నుద్దేశించి పిలిచాడు సాగర్.

ఆమె తల వంచుకుని నిలబడింది. కాలిబొటనవ్రేలుతో నేలనురాస్తూ.

నీ పేరేమిటి అడిగాడు

ప్రతిమ తలపైకెత్తి అతని వంక చూస్తూ చెప్పింది. పేరువింటూనే నఖశిఖ పర్యంతం ఆమెను పరిశీలనగా చూడ సాగాడు సాగర్

వయసు తెచ్చిన యవ్వనం వంపు సొంపుల్లో దాక్కుని పిటపిటలాడుతున్న శరీరంతో పొంగెత్తు తున్నకిన్నె గోదారిలా కనువిందుచేస్తోంది. తడిసిన దుస్తుల్లోంచి ఆమెఅర్థనగ్నదేహం- బాడీ బిగించి కట్టటం వలన ముందుకు పొడుచుకు వచ్చిన వక్షోజాలు ఆమెబెదురుతో బరువుగా తీసే ఉచ్ఛ్వాస నిశ్వాసాలకు ఎగిరెగిరి పడుతున్నాయి పచ్చటి శరీర కాంతిలో పొందికయిన అవయవాల అందాలతో పసిడికాంతులతో వెదజల్లుతోంది. ఆమె దేహ సౌందర్యం.

గుండ్రటి మోముతో ×డు మీసాల్లాంటి నయనాలు అమాయకత్వాన్ని ప్రతిఫలింపచేస్తుంటే- హరివిల్లులా వంపు తిరిగి ఊరించే పెదాలు బెదురుతో అదురుతుంటే- కోరికతో కాలుతున్న అతని శరీరానికి నిగ్రహం పాటించటం చాలా కష్టమైంది

ఆమెపై నిలిచిపోయిన తన చూపులను బలవంతాన త్రిప్పుకుని, - "చూడండి ప్రతిమ గారూ ఏ కారణాల వల్లనో మీరు ఇంటినుంచి పారిపోయి వస్తున్నారనుకుంటాను." పెద్ద తరహాగా అడిగాడు సాగర్.

అవునన్నట్లుగా తలవూపిందామె.

చూడండి ప్రతిమగారూ; మీరున్న ఈ స్థితికి కారణం అభ్యంతరం లేనియితే చెప్పండి. నాకు చేతనయినంత వరకూ మీ కేమయినా సహాయపడగల నేమో ప్రయత్నిస్తాను. మీరు మరోలా అపార్ధం చేసుకోకండేం" అన్నాడు సాగర్.

అబ్బే: అలాంటిదేమీ లేదండి చెప్పేందుకు అభ్యంతరమడ్డువచ్చే పెద్ద కారణంకూడా కాదు. ఇందాకా వచ్చిన ఇరువురు వ్యక్తులలో లావుగా గెడ్డంతో వున్న వ్యక్తి ఉన్నాడు చూడండి అతను

మా పిన్ని తమ్ముడు. ఇంట్లో అంతా ఆతనికిచ్చి పెళ్ళిచేయాలనుకుంటుంటే వద్దన్నాను. కానీ ఎవరూ నా యిష్టానికి విలువనివ్వకుండా రాత్రికి రాత్రే కోవెలలో బలవంతంగా పెళ్ళిచేయబోతున్నారు. అతన్ని చేసుకోవటం నాకేమాత్రం ఇష్టంలేదు, అందుకే ఇలా తప్పించుకొచ్చేశాను. చెప్పింది ప్రతిమ.

సొంతవిషయాలలో జోక్యం కల్పించుకుంటున్నానని అనుకోరంటే ఒక్కమాట- మేనమామని చేసుకోవటానికి అభ్యంతరం ఏమిటి? మీరెవర్నయినా ప్రేమిస్తున్నారా? అనడిగాడు సాగర్.

"ఛ....ఛ....అలాంటిదేం కాదండి! మా పిన్ని తమ్ముడు వట్టి త్రాగుబోతు. తిరుగుబోతు అందుకే నాకిష్టంలేదు. అంతేకాని మీరనేరఅ ప్రేమా! దోమా! నాకేం తెలీదండి" నవ్వుతూ బదులిచ్చిందామె.

"అలాగయితే ఈ విషయం మీ యింట్లో చెప్పక పోయారా."

నామాట వినేవారెవరండి! కన్నతల్లి ఉంటే నాకింత కష్టమేరాకపోను. పిన్నికి నేనంటే అసలు యిష్టం లేదు. బయట సంబంధం అయితే కట్నాలివ్వాల్సి వస్తుందని తన తమ్ముడి విషయం తెలిసికూడా నన్ను వదిలించుకోవాలని ప్రయత్ని- ఈ బలవంతపు పెళ్ళి చేయిస్తుంటే నాన్నగారు పిన్ని నోటికి భయపడి ఆమె మాటకెదురు చెప్పలేరు. రాజమండ్రిలో మా పెద్దమ్మ ఉంది. అవిడతో చెబితే ఈ పెళ్ళి జరగనివ్వదు అందుకే ధైర్యం చేసి యిలా వచ్చేశానండి

ఆమె కథ విన్న సాగర్, తన పనిది ఎంతో సులువుగా తీరే మార్గం కనిపించటంతో ఆతనిలో ఉత్సాహం ఊపిరి తీసుకుంది. అయినా ఆఫీలింగ్ బయట పడకుండా జాగ్రత్త తీసుకున్నాడు.

చూడండి ప్రతిమగారు ఇలా అర్ధరాత్రి పూట అందులోనూ ఈ వర్షం రాత్రి.... మీలాంటి అందమయిన అమ్మాయి ప్రయాణం చేయటం అంత మంచిదికాదు. అందుచేత నేనూ రాజమండ్రి పోతున్నాను. కనుక మీకభ్యంతరం లేకపోతే ఈ రాత్రికి ఆగిపోయి ఉదయాన్నే బయలుదేరుదాం. మీ పెద్దమ్మగారింట్లో దిగవిడిచే పూచీ నాది; ఏమంటారు, అడిగాడు సాగర్.

అదోలా చూసింది ప్రతిమ

మీరేం సందేహించక్కర్లేదు, మీకు నామీద నమ్మకముంటే వంటరిగా పోయి అనవసరమయిన చిక్కుల్లో పడకండి. నా వెంటరండి

వేరు దారిలేనట్టుగా బెదురు బెదురుగానే అతని వెంట బయలుదేరింది ప్రతిమ.

"నేను మీ భార్యనని మేనేజర్‌తో ఎందుకు అబద్ధంచెప్పారు?" సీరియస్‌గా అడిగింది. హోటల్ రూంలో కెళ్ళి తలుపు వేసుకున్న తర్వాత ప్రతిమ సాగర్‌ని. ఆమె అమాయకత్వానికి ఏంచేయ్యాలో? ఎలాచెప్పాలో? అర్థంకాలేదు అతనికి.

ఒక్కక్షణం పాటు ఆమె విశాలమయిన కళ్ళల్లోకి తదేకముగా చూస్తూ

ర్వాత విదానంగా.... మిమ్మల్ని చూసిం తర్వాత నా మనసు మార్చుకున్నాను. ప్రతిమగారూ! మీ అభ్యంతరం లేకపోతే మిమ్మల్ని పెళ్ళి చేసుకుందామనుకుంటు న్నాను. అన్నీకలసి నాకు నెలకు పది హేనువందల వరకూ జీతమొస్తుంది. రాజమండ్రిలో సొంత యిల్లొకటుంది. అమ్మ తప్ప యింకెవరూ లేని అనాథలాంటి వాడ్ని. ఆకారం విషయానికొస్తే మీ అంత అందముగా లేకపోయినా అనా కారిని మాత్రం కాను అనే విషయం మీకు తెలుసు. అందుచేత మీకు నచ్చితే తెల్లవార గానే రాజమండ్రి మా యింటికి పోదాం అమ్మతో మాట్లాడి పెళ్ళికి ఒప్పిస్తాను. అమ్మ నా ఇష్టాన్నెపుడూ కాదనదు!" అన్నాడు సాగర్.

అతని మాటలలో విన్పించిన సిన్సి యారిటీ.... అనుమానించేందుకు ఆస్కా రం యివ్వలేదు. ప్రతిమకు—

పదిహేనొందల జీతం, రాజమండ్రి లో "సొంతమేడ" ఇవే విన్పించాయా మెకు. దానితో ఖరీదయిన కాపురాన్ని గూర్చి కమ్మటి కలలు ఆమె కళ్ళముందు చోటుచేసుకున్నాయి.

"చెప్పు ప్రతిమా! నేను నీకు నచ్చ లేదా!" అడిగాడు సాగర్.

సిగ్గుతో మొగ్గలా ముడుచుకుపోతూ చిరునవ్వులు చిందించింది ప్రతిమ. లైన్ క్లియర్ అయిందని గ్రహించాడు సాగర్. మిగిలినపని పూర్తి చేయటం అతనికున్న అనుభవం ముందు లెక్కలో నిదికాదు. అందుకవసరమయిన వ్యూహా న్ని మనసులోనే ప్లాన్ చేస్తూ "ప్రతి మా! పోయి స్నానంచేసిరా! ఈ లోగ తినటానికేమయినా తెప్పిస్తా" నన్నాడు సాగర్.

★ ★ ★

పలావ్ పేకెట్స్ టేబుల్‌మీద పెట్టి బట్టలుమార్చుకొని లుంగీకట్టుకున్నాడు సాగర్. బాత్రూమ్‌లోంచి నీళ్ళ చప్పుడు విన్పిస్తోంది. తలుపుదగ్గరగా వెళ్ళి నిలబడి మెల్లిగా నెట్టిచూశాడు లోపల గడియవేసివుంది. ఓ క్షణం ఆలోచించి తలుపు తట్టాడు.

"ఎవరూ" అంది ప్రతిమ"

నేనే ప్రతిమా! ఇదిగో టవల్ తీసు కో! సబ్బుకూడా తెప్పించాను! అన్నాడు.

గడియతీసి తలుపు కొద్దిగా తెరచి చేతిని బయటకు పెట్టింది. ఆ చేతిని అలాగే పట్టుకుని తలుపులు పూర్తిగా తెరచి అమాం తం లోపలికిదూరి గడియపెట్టాడు.

పూర్తినగ్నముగా ఉంది ప్రతిమ- పాలరాతి ప్రతిమలా...

అనుకోని అవాంతరంగా సాగర్ లోపలకిరాగానే బెదిరిపోయి రెండు చేతులతో వక్షోజాలను కప్పుకుంది.

ఎక్కడికక్కడ చక్కగా అమరి వున్నాయి. ఆమె అవయవాలన్నీ- వక్షోజా లను చాటుచేయడానికి ఆమె అరచేతులు సరిపోలేదు. గుండ్రముగా పొడుచుకుని ఉన్న ఆఎత్తైన అందాలను చూస్తుంటే పిచ్చెక్కిపోతుంది సాగర్‌కి. పల్చటి తొడల మధ్యనుంచి ఉబ్బెత్తుగా కవ్వి స్తుంది ఆమె అందం.

ఆమె తనువులోని అణువణువూ అతను కాంక్షగా చూస్తుండటంతో....

"ఏమిటిది! మీరు మంచివారనుకున్నాను. నమ్మి మీ వెంటవస్తే.... ఇలా చేయడం ఏమయినా బాగుందా!" కళ్ళనీళ్ళ పర్యంతం అవుతుండగా అంది ప్రతిమ.

తొందరపడలేదు సాగర్. బలాత్కారంగా అనుభవించటం అతనికి ఏనాడూ అలవాటు లేదు. యిష్టపడే ఆడది అందించే సుఖం స్వర్గానికి పోయినా దొరకదని అతని ప్రగాఢ నమ్మకం!

"యిప్పుడు మాత్రం నేను మంచివాణ్ని కానని ఎలా అనుకుంటున్నావు ప్రతిమా! నిన్ను బలవంతంగా అనుభవించాలనుకోవటమే నా ఉద్దేశ్యమయితే నీతో పెళ్ళి చేసుకుంటానని చెప్పవలసిన అవసరం నాకు లేదుకదా! నిజం చెపుతున్నాను ప్రతిమా!— నేను క్యాంపుల్లో తిరుగుతూ ఎంతోమంది అమ్మాయిల్ని చూశాను గానీ, ఏనాడూ నాకెలాంటి స్పందనా కలగలేదు. కానీ నిన్ను చూసిన తొలిక్షణమే.... మొదటిసారిగా నేనూ పెళ్ళి చేసుకోవాలనే తలంపు నా మదిలో మెదిలింది. పెళ్ళంటూ చేసుకుంటే నిన్నే చేసుకోవాలనీ, లేకపోతే ఇలా బ్రహ్మచారిగనే మిగిలిపోవాలని ఆ క్షణాన్నే నా మనసులో దృఢంగా నిర్ణయించుకున్నాను. నా అదృష్టం కొద్దీ నన్ను చేసుకునేందుకు నీవూ ఒప్పుకున్నావు. నీ అందం, యౌవ్వనం, పిచ్చివాణ్ని చేస్తూ - ఇన్నాళ్ళు మగ్గిపోయిన నా వయసును నాకు గుర్తు చేస్తూంటే.... ఆగలేక— నా కాబోయే భార్యవేకదా అనే ఉద్దేశ్యంతో.... గాంధర్వ వివాహంలో యిటువంటివి తప్పు కాదని మన పవిత్ర పురాణాలు చెప్పే అభిప్రాయంతో.... కొంచెం తొందరపడాను. అయినా ఆ తొందరపాటు నాది కూడా కాదు.— అసమాన సౌందర్యాన్నంతా నీ పాదాక్రాంతం చేసుకొన్న నీదే.... నీదే.... నీదే....? అయినా నిన్ను బాధపెట్టేపని నేనేనాడూ చెయ్యను! నీ యిష్టం లేకుండా (మన పెళ్ళయినతర్వాత కూడా) నిన్ను తాకనుకూడా తాకను. తొందరపడి నీ మనసును బాధ పెట్టినందుకు క్షమించు ప్రతిమా!" ఎంతో బాధగా అంటూ గడియపై చెయ్యేశాడు.

సాగర్ మాటల్లోని ఏవలుకు.... ఆమె హృదయపు అరల్లోని ఏ తీగను తాకిందో గానీ— ఆమెలోని "అమ్మతనం".... "ఆడతనం".... అతన్ని అక్కరిగా గుండెలకదుముకొని గువ్వలా హత్తుకునేలా చేశాయి.

ఇద్దరూ పూర్తి నగ్నంగా మారిపోయారు. గట్టిగా, చాటిన్యంత గాఢంగా హత్తుకుపోయారు. ఆమెలో పెళ్ళినాటి యవ్వన మొక్కసారిగా వెల్లువెత్తింది. కోరికలు... వాంఛ.... ఎదురుగ పరువత్వానికి మారగా కవించేట్టు చేసే భార్య, భావాల యవ్వన కరత్తై తొంగి చూస్తున్న తరుణం— ఒక్కక్షణం మదిలో నివరించబోయి. ఆతని పెదవుల తాకిడితో ముకుళపడి

ళ్ళపడుతున్న ఆవేశానికి ఆనకట్ట కట్టటం సాధ్యంకాక మత్తులో గమ్మత్తుగా అన్నీవిడిచి.... అంతామరచి.... అతనిలో ఆమె.... ఆమెతో అతనూ....

మధనపీడితులు.... మన్మధ ప్రేరితులై చెలరేగిపోతూ-ప్రతిచోటునూ శోధించుకుంటూ యిద్దరూ ఒకటై పోతున్నవేళ—

తీరని కోరిక తీరుతోంది.

అతని మనసులో- సంతోష తరంగాలు.... సుఖాల కేరింతలు....

ఆమె మనసులో- పూలజల్లులు.... కోటికాంతులు....

★ ★ ★

రాత్రి మూడో జాము వరకూ మూడు నిద్రల జాతరలో మునిగివున్న సాగర్‌కి అనుకోకుండా ముంచుకొచ్చిన నిద్ర నుంచి అరగంట తర్వాత మెలకువ వచ్చింది.

ప్రక్కన చూస్తే ప్రతిమ లేదు కానీ-

బాత్రూమ్‌లోంచి నీళ్ళచప్పుడు విన్పిస్తోంది. నిశ్శబ్దాన్ని చెరిపేస్తూ-

టైం చూసుకున్నాడు సాగర్ అయిదూ ముప్పాయి

ప్రతిమ బాత్రూమ్ నుంచి బయటకు రాకముందే తనుఅక్కడ్నించి చెక్కేయటం ఎంతయినా మంచిదనుకుని గబగబా తయారయి రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు టిక్కెట్ తీసుకుని బండెక్కిన తర్వాత కిటికీ పక్కన ఖాళీగా వున్న సీటులో జారగిలబడి తేరుకోలేని టెన్షన్‌నుంచి రిలీఫ్ కోసమై కళ్ళు మూసుకుని కలతలు రద్దుకోవటం మొదలుపెట్టాడు.

అతని కళ్ళముందు అదే దృశ్యం- సజీవంగా-

“రాత్రంతా నీకోసం ఎదురుచూస్తూ కూర్చున్నాం. ఎంతకీ రాకపోయేవటికి ఎగిరిపోయావేమో అనుకున్నాం. యింతకీ గిరాకీ మంచిదేనా లేక గురుడు ఘటికుడా.”

“ఏం గిరాకీయో, ఏమో! పెళ్ళి తాళి. అంటూ పిట్టకథలు కాస్తావిప్పేస్తూ- మెల్లగా అసలు కథకాస్తా కానిచ్చేసాను. ముందే జాగ్రత్తపడ్డాను గనుక పర్సులో తీసిన పదివందలే దక్కించుకున్నా. గురుడు కునుకుతీసిన సమయం చూసుకుని బాత్రూమ్‌లోని కుళాయి త్రిప్పి తప్పించుకొచ్చేసాను. లేకపోతే వింటగానే పెళ్ళాడతానని రాజమండ్రి తీసుకెళ్ళేవాడేమో ఖర్మ.” నవ్వులు....

ఆ గొంతుక ఎక్కడో విన్నట్టు అన్పించటంతో ఆ మాటలు విన్పిస్తున్న వైపు తలత్రిప్పి చూసాడు సాగర్.

ఎదురుగా ఉన్న బెర్తుమీద-

తను బస్ స్టేషన్‌లో చూసిన ఆ యిద్దరి వ్యక్తులు. వాళ్ళతోపాటూ కులుకుతూ జాకెట్‌లోంచి వయ్యారంగా తీసిన సరికొత్త వంద కాగితాల్ని లెక్కపెడుతున్న ప్రతిమ కనిపించగానే-

కంగారుగా పర్సు తడుముకున్న సాగర్ ఖంగుతిన్నాడు. ★